TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 148 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.22.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మహిళలకు గుడ్ న్యూస్..

### తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!

హైదరాబాద్, అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై కీలక సూచనలు చేశారు.లాభాల్లోకి ఆర్టీసీ: మల్లు భట్టి విక్రమార్కమహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు.వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజునే పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ, రజక సంఘాలకు ఉచిత విద్యుత్ బిల్లుల నెలవారీ విడుదల చేస్తున్నామని అన్నారు. 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఒకేసారి అనుమతి ఇచ్చామని..




ఇందుకోసం కార్పొరేట్ స్థాయి భవనాల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. గురుకులాల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 30 వేల కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఫామ్‌హౌజ్‌లో చలి ఎక్కువైంది.. అందుకే కేసీఆర్ బయటకొచ్చారు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌజ్‌లో చలి ఎక్కువైందని.. అందుకే కేసీఆర్ బయటకు వచ్చారని విమర్శించారు. తాము ప్రతిపక్షం ఉండొద్దని ఏనాడూ కోరుకోలేదని.. కేసీఆర్ అసెంబ్లీకి రావాలనే కోరుకున్నామని అన్నారు.

కానీ.. కేసీఆరే ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారని తెలిపారు. తెలంగాణ నేల.. కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి చాలా ఇచ్చిందని అన్నారు. కేసీఆర్ కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదని ఎద్దేవా చేశారు. అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా కేసీఆర్‌పై మాట్లాడారు. కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి కూడా రావాలని కోరుకుంటున్నామని తెలిపారు.

పంచాయతీ ఎన్నికల్లో మేం 70 శాతం గెలిచామని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. కేసీఆర్, హరీశ్ రావు తప్పిదాలతోనే నదీ జలాల సమస్యలు ఏర్పడ్డాయని వృథా ప్రాజెక్టుల కోసం అనవసరపు ఖర్చులు చేశారని ఆరోపించారు.

## నదీ జలాల కోసం మరో ఉద్యమం..

### కేసీఆర్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్, అమృత్ తెలంగాణ: సమైక్యాంధ్రలో మహబూబ్‌నగర్ జిల్లా వివక్షకు గురైందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సమైక్యాంధ్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మహబూబ్‌నగర్ ప్రాజెక్టుకు ద్రోహం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణ నదీ జలాలకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. తెలంగాణపై ఆర్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు మరో ఉద్యమం చేపడదామని పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కేసీఆర్.ఈ సమావేశంలో పాలమూరుకు జరిగిన ద్రోహంపైనే చర్చించామని అన్నారు. 50 ఏళ్ల పాలించిన కాంగ్రెస్, 20 ఏళ్లు పాలించిన టీడీపీ.. మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేశాయని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌లో కృష్ణా నది 300 కిలోమీటర్లు ప్రవహిస్తోందని వివరించారు. 174 టీఎంసీలు మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులకు రావాల్సి ఉందని తెలిపారు. విభజన సమస్యలతో మహబూబ్‌నగర్‌కు చాలా నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రతిపాదిత ప్రాజెక్టులను మార్చొద్దని రాఖీఅలో స్పష్టంగా ఉందని తెలిపారు. ఈ విషయంపై బ్రిజేష్ ట్రైబ్యునల్‌కి కూడా అనేకసార్లు విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు కేసీఆర్.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని అసెంబ్లీ వేదికగా ప్రశంసించామని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచానని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ కిట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ సర్కార్ ఎందుకు నిలిపివేసిందని నిలదీశారు. బస్తీ దవాఖానాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రైతులను




రాచి రంపాన పెడుతోందని మండిపడ్డారు. రైతులకు నీళ్లు ఇచ్చే చెక్ డ్యామ్‌లను పేల్చివేయడం దారుణమని వాపోయారు. తాము అధికారంలోకి వచ్చాక కూల్చినవాళ్లు పాతాళంలో ఉన్నా పట్టుకువస్తామని హెచ్చరించారు కేసీఆర్.పాలమూరు, నల్లగొండ జిల్లాలను అద్భుతంగా తీర్చిదిద్దామని వ్యాఖ్యానించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పడావు పెట్టారు? అని ప్రశ్నించారు. ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని.. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుపై మండల, జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. కృష్ణా జలాల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆవేశంగా ఉన్నారని అన్నారు. ప్రతిపక్షంగా మన బాధ్యతను నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. మరో 20 రోజుల్లో పాలమూరులో భారీ బహిరంగ సభ పెడతామని కేసీఆర్ పేర్కొన్నారు.

## టికెట్ ధరలను పెంచిన రైల్వే



న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: టికెట్ ధరలను పెంచుతున్నట్లు రైల్వేశాఖ ఆదివారం ప్రకటించింది. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీ కంటే ఎక్కువ దూరం వెళ్లే ప్రయాణికులకు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పున పెంచుతున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని నాన్-ఏసి క్లాస్‌లకు మరియు అన్ని రైళ్లలోని ఏసి క్లాస్‌లకు కి.మీకు 2పైసలు పెంచినట్లు పేర్కొంది. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని, ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీ కంటే తక్కువ దూరం ప్రయాణానికి ఎటువంటి పెరుగుదల లేదని వెల్లడించింది. పెంచిన ధరలు డిసెంబర్ 26 నుండి అమల్లోకి రానున్నాయని తెలిపింది. ధరల పెంపుతో 2026 మార్చి 31వరకు రైల్వేకి సుమారు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా వేసినట్లు రైల్వేశాఖ తెలిపింది. 2025 జులైలో, చార్జిల పెంపుతో ఇప్పటివరకు రూ.700 కోట్ల ఆదాయం వచ్చినట్లు రైల్వే శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

## కిషన్ రెడ్డిపై ఫైర్ అయిన ఎంపీ చామల




ఆలేరు :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంటుంటే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగితే, గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న మీరు ఎందుకు స్పందించలేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు, రేవంత్ రెడ్డి తెచ్చిన విజన్ డాక్యుమెంట్ పై సోనియాగాంధీని ప్రశ్నిస్తూ ఓపెన్ లెటర్ రాయడం, ప్రధాని మోడీని ప్రసన్నం చేసుకోవడం కోసమే అని విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత ప్రధాని మోడీ కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు ఎంపీలను అందరిని పిలిచి ఎన్నికల్లో బీజేపీ వెనుకబడి పోవడానికి కారణం మీరేనంటూ చివాట్లు పెట్టిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఐటి సిబిఐ, ఈడీల ద్వారా కల్వ కుంట్ల కుటుంబం చేసిన అవినీతిని ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ మీద పట్టింపు ఉంటే అప్పుల కుప్పగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మారుస్తున్నా.. రెండు పార్టీలు కుమ్మక్కై పట్టించుకోలేదన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు.



# జిల్లాలో ప్రతిభావంతులను వెలికితీయడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యం







మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ప్రతిభావంతులను వెలికితీయడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ఆదివారం బంగారుగూడ బాలికల తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (TMREIS) వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి గేమ్స్ / స్పోర్ట్స్ మీట్ - 2025-26 ముగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సంస్కృతి సహా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వగుణం, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు. గెలిచిన వారిని అభినందిస్తున్నామని, ఓడిన వారు నిరుత్సాహపడకుండా మరింత కృషి చేసి వచ్చే పోటీల్లో విజయం సాధించాలని కోరారు. ప్రభుత్వం విద్య, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాల వారీగా ఖోఖో, పరుగుపందెం, బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్ సహా ఇతర క్రీడా విభాగాల్లో అదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నుండి 550 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభాపాటవాలు ప్రదర్శించారని, 14 మంది పిఇటీల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేత విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు, మెడల్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కలీం, ప్రిన్సిపల్స్ ఫరిన్, పల్లవి, అధికారులు, ఉపాధ్యాయులు, పిఇటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సోమవారం (22 వ తేదీ) నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఇన్ని రోజులు వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం నుంచి తిరిగి ప్రారంభమవుతుందని అన్నారు. ప్రజలు ఎవరైనా తమ సమస్యల గురించి దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే, ఈ విషయాన్ని గమనించి, కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై నేరుగా తమ సమస్యలపై ఫిర్యాదులను అధికారులకు సమర్పించవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆదివాసీలు విద్య కు మొదటి ప్రాధాన్యతను కేటాయించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నాటు వైద్యాని నమ్మకుండా, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలి
ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనపై జిల్లా పోలీసులకు సహకరించాలి.
సిరికొండ మండలం కన్నాపూర్,కుంట గూడ,జెండా గూడ గ్రామాల నందు ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు.
మారుమూల ఆదివాసి గ్రామాల ప్రజలకు 500 దుప్పట్లను ఉచితంగా పంపిణీ.
పాల్గొన్న ఎనిమిది ఆదివాసి, గిరిజన గ్రామాల ప్రజలు.
ఆదివాసి సంప్రదాయాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి
సోమవారం నుండి డ్రైవింగ్ లైసెన్స్ మేళా ద్వారా 240 అభ్యర్థులకు లైసెన్స్ పరీక్షలు.
ఆదివాసీల వైద్య సేవల నిమిత్తం త్వరలోనే మెడికల్ క్యాంప్ ల ఏర్పాటు.
కుంటగూడ గ్రామ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేస్తానని హామీ.





పాల్గొన్న ప్రజలు




మాట్లాడుతున్న అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని, చలి కాలం దృష్ట్యా ఆదివారం సిరికొండ మండల కేంద్రం నుండి దాదాపు 20 కిలోమీటర్లు అడవి మార్గంలో ప్రయాణించి కన్నాపూర్, కుంట గూడ, జెండా గూడ గ్రామాల నందు 8 గ్రామ ప్రజలకు ఏర్పాటుచేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ లకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అధికారులను గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. తదుపరి 3 గ్రామాలలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలు ఎలాంటి వైద్య సేవలకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలి అన్నారు. త్వరలో ఈ ఆదివాసి గూడాలలో మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. యువత కై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో 240 అభ్యర్థనలో రాగా సోమవారం నుండి వారికి మొదటి లెర్నింగ్ లైసెన్స్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుంది. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, గంజాయి లాంటి వాటికి దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. గంజాయి రహిత సమాజ నిర్మాణం లో గ్రామాల సహకారం అందించాలని తెలిపారు. యువత మంచి విద్య తో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి గ్రామాల,ప్రజల అధివృద్ధికి సహాయ పడాలని తెలిపారు. మూడు గ్రామాలలో వేరువేరు గా ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో దాదాపు 8 గ్రామాల ప్రజలు పాల్గొనగా, వారికి 500 దుప్పట్లను అందించడం జరిగిందని తెలిపారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. చలికాలం జిల్లా లో తీవ్ర రూపం దాల్చడంతో గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా కుంట గూడ గ్రామ పాఠశాల నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలు మరియు దుస్తులను ఉచితంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, సిరికొండ ఎస్ఐ ఎస్ పూజ, గ్రామ సర్పంచులు, మాజీ జెడ్పిటిసి, ఆదివాసి నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి మహాత్మ గాంధీ పేరు తొలగించడంపై కాంగ్రెస్ నిరసన

## ఇందిరా భవన్ నుండి తహసిల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు..




జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 21: మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై నిరసన వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా..మాజీ మంత్రి. తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు యూ పీ ఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది.మహాత్మ గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకం అమలు చేస్తే, పేద ప్రజల గుండెల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, ఉపాధి హామీ పథకం నీరుగార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది.గ్రామీణ ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, డంపింగ్ యార్డులు నిధులు ఉపాధి హామీ పథకం ఆదారం అయ్యాయి.గ్రామీణ నిరుపేదలకు వరంగా మారిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరి కాదు అన్నారు, కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపు నిబంధనలతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతుంది.కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరు మార్చి శ్రీరాముడు ప్రజలందరికీ ఆరాధ్య దైవం. ఆదర్శమూర్తి.శ్రీరాముడి పేరును రాజకీయాలకు ముడివేయడం సరి కాదు అన్నారు, మహాత్మ గాంధీ చివరి శ్వాసలో కూడా హే రామ్ అన్నారని గుర్తు చేశారు. కలియుగంలో శ్రీరాముడి భక్తుడు అయిన మహాత్మ గాంధీ పేరును తొలగించడం ఏమిటి ఉపాధి హామీ నిధులు గ్రామాలకు కేంద్రం నుండి నేరుగా మంజూరు అవుతాయి నిధుల కేటాయింపులో ఎవరి జోక్యం ఉండదు. ఎం పీ, ఎమ్మెల్యేలకు ఎవరికి జోక్యం చేసుకునే ఆ హక్కు లేదు..అని గమనించాలి.మహాత్మ గాంధీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి గ్రామీణ నిరుపేదలకు వరమైన ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేయండి.పని దినాలు సంవత్సరానికి 125 కు పెంచాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

**డీసీసి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ**

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 22 ఏళ్లుగా గ్రామీణ పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయింది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లను మార్చడంతో పాటు గాంధీ పేరు ను తుడిచి పెట్టేందుకు మోదీ కుట్ర పన్నారు.తక్షణమే ఉపాధి హామీ పేరు పథకాన్ని మార్పు బిల్లు ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ భరోసా ఇచ్చారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బోరజ్ మండలంలోని బోరజ్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సునీత . పలువురు వార్డు సభ్యులు . గంగమ్మ ప్రవంతి. పుష్పలత. గెలుపొందగా, ఆదివారం వారు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఖండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రజలు ఆశీర్వదించడంతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందాలని, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సైతం బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు, విద్యుత్, మంచినీటి సౌకర్యాలు కల్పించేందుకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బిజెపిపై నమ్మకం ఉంచి పార్టీలో చేరిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోరజ్ సర్పంచ్ సాయి వర్మ. గూడా సర్పంచ్ రఘు రమేష్ శ్రీపతిరావు తదితరులు పాల్గొన్నారు

# రాంపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బజార్ హత్నూర్ మండలంలోని రాంపూర్ గ్రామ నూతన సర్పంచ్ పెందుర్ గంగమణి వారితో పాటు వార్డు సభ్యులు సుదర్శన్, నాగోరావు గారిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ , ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ పటేల్ పెందుర్ లింగు, మెస్రం నాందేవ్,నాగోరావు, జైవంత్ రావు,గోవింద్ రావు,సుదర్శన్, ముకుంద్ రావు, శంకర్ తదితరులు ఉన్నారులి

# మండలంలో అసాంఘిక కార్య కలాపాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలి.

ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి
సిబ్బంది క్రమశిక్షణ, మంచి ప్రవర్తనను అలవరుచుకోవాలి.
విపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి.
స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి.
సిరికొండ పోలీస్ స్టేషన్ పరిశీలన.
జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వార్షిక తనిఖీల్లో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలోని సిరికొండ పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా ఎస్సై ఎస్ పూజ పూల మొక్క అందజేసి జిల్లా ఎస్పీ గారికి ఆహ్వానించారు, తదుపరి పోలీస్ స్టేషన్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. సిబ్బంది పరేడ్ పై ఆరాతీసి, పరేడ్ యొక్క ఆవశ్యకతను, పోలీసు యూనిఫాం గొప్పతనాన్ని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బందికి కేటాయించిన వస్తువులను వారి సర్వీస్ రికార్డులను పరిశీలించారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. మండల పరిధిలో మండల పరిధిలో ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకోవాలని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ అధికారిని కేటాయించి గ్రామం యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని తెలిపారు. గంజాయి గుడుంబా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని గంజాయి వల్ల భవిష్యత్తు నాశనం అవుతుందనే విషయాన్ని తెలియజేసి చైతన్య పరచాలని సూచించారు. ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని నమ్మకాన్ని పెంచే విధంగా దర్యాప్తులను చేపట్టి, పోలీస్ స్టేషన్ నందు ఎలాంటి పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు అక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కళాశాల నందు పాఠశాలలను సందర్శిస్తూ మహిళ విద్యార్థులను సందర్శిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయిస్తూ వారికి శాశ్వత పరిష్కారం చూపించాలి అని తెలిపారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమశిక్షణను కలిగి ఉండాలని నిధులలో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. చిన్న చిన్న నేరాలు జరిగినప్పుడే వాటిని అరికట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ రికార్డుల నవీకరణ జరగాలని వారింట్లు, సమన్సు జారీ చేస్తూ నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. మహిళల పట్ల వేధింపులపై చిన్నారుల పట్ల జరుగు నేరాలపై బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిని అరికట్టే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ రౌడీషీటర్లను, సస్పెక్ట్ షీట్లను తరచూ తనిఖీ చేస్తూ ఉండాలని, వారి స్థితిగతులను తెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. మండల పరిధిలో సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని మరియు ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థిక నేరాలను అరికట్టడానికి డైల్ హండ్రెడ్ మరియు పెట్రో కార్ విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ ఉండాలని, రాత్రి సమయంలో మరింత గస్తీ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఎస్సై ఎస్ పూజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ లో జాబ్ ఫ్రాడ్ ఘటనలో ముగ్గురిపై కేసు, ఇద్దరి అరెస్ట్

బాధితుని వద్ద నుండి రూ 40 వేలు వసూలు..
దుర్గం ఎస్సీ లేబర్ కాంటాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆదిలాబాద్ పేరుతో మోసం.
ప్రధాన నిందితుడు, అనుచరుడు అరెస్ట్, మరొకరి పరారీ.
సంస్థ ద్వారా మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించవచ్చు.
ఉద్యోగుల పేరుతో మోసం చేసే బ్రోకర్లను, నకిలీ సంస్థలను నమ్మవద్దు, డబ్బులు ఇవ్వద్దు.
ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

A1) దుర్గం శేఖర్(50) s/o బుచ్చన్న, కైలాసనగర్ ఆదిలాబాద్.

A 2) మహేందర్ (దుర్గం శేఖర్ పిఏ) (పరారీ)

A 3) కావాటి మోహన్ (29) s/o దేవన్న, KRK కాలనీ ఆదిలాబాద్.




రిమ్స్ నందు ప్రభుత్వ ఉద్యోగాలు కాంట్రాక్టు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ బాధితున్ని వద్ద ఏడు నెలల పని చేయించి, వేతనాన్ని ఇవ్వకుండా పలువురిని మోసం చేసినటువంటి ఘటనలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురి పై కేసు నమోదు చేసి ప్రధాన నిందితుడు మరియు అనుచరులని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలియజేశారు.

వివరాలలో

బాధితుడు అంకోలి గ్రామానికి చెందిన మెస్రం రాహుల్ 2024 సంవత్సరం ఏప్రిల్ నందు దుర్గం శేఖర్ ద్వారా నిర్వహించబడుతున్న దుర్గం ఎస్సీ లేబర్ కాంటాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా రిమ్స్ నందు తన అనుచరులైన మహేందర్ మరియు మోహన్ లకు 40 వేల రూపాయలను ఇచ్చి ప్రైవేటు ఉద్యోగానికి నెలకు 15000 చొప్పున ఉద్యోగంలో చేరాడు. నవంబర్ 2024 నుండి ఏడు నెలలు ఉద్యోగం చేసిన తర్వాత కూడా అతనికి ఎలాంటి వేతనం ఇవ్వక పోయేసరికి అతను తిరిగి వీరికి తన డబ్బులు తనకు ఇవ్వాలంటే అడగక వీరు నిరాకరించడం తో టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా ఈరోజు ప్రధాన నిందితుడు దుర్గం శేఖర్ మరియు అతని అనుచరుడు మోహన్ లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకొక అనుచరుడు పరారీలో ఉండగా అతనిని త్వరలోనే పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు వీరు ఆరుగురుని మోసం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని, ఈ సంస్థ ద్వారా మోసపోయిన అభ్యర్థులు ఎవరైనా ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. నిరుద్యోగులు ఎలాంటి బ్రోకర్లను, సొసైటీలను నమ్మవద్దని, వాటిని నమ్మి డబ్బులను ఇవ్వవద్దని, ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయబడతాయని తెలిపారు. నిరుద్యోగులను మోసం చేసే వారి పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తూ, పోలీసు చర్యలను తీసుకుంటుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# దిగ్నూర్ గ్రామ పంచాయతీ నూతన ఉప సర్పంచ్ ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బజార్ హత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామ నూతన ఉప సర్పంచ్ అందే అంజయ్య గారిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి స్వామి, అర్క విజయ్,రవికాంత్ తదితరులు ఉన్నారు

# ప్రజల మద్దతుతోనే రెండవసారి గెలుపు......

## బైంసా మండలంలో రెండవసారి గెలిచిన మొదటి సర్పంచ్ డాక్టర్ రాజు,...



నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 21 అమృత్ తెలంగాణ: భైంసా మండలంలోని కత్ గాం గ్రామానికి చెందిన డాక్టర్ రాజు, రెండవసారి విజయం ప్రజల మద్దతుతో విజయం. బైంసా మండలంలో ఇప్పటివరకు రెండోసారి సర్పంచ్ పోటీ చేసిన అభ్యర్థులలో డాక్టర్ రాజు, విజయం సాధించడం గమనార్హం. ప్రజల మద్దతుతోనే ఈ గెలుపు సాధ్యమైందని డాక్టర్ రాజు, పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే ప్రమాణ స్వీకారానికి గ్రామస్తులు అందరూ హాజరుకావాలని కోరారు భవిష్యత్తులో ప్రజలకు అన్ని విధాలు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అమృత్ తెలంగాణ పత్రికతో తెలిపారు.

# జీపీలో కోఆప్షన్ మెంబర్లుగా దివ్యాంగులకు అవకాశం కల్పించాలి



ఆలేరు టౌనుఅమృత్ తెలంగాణ: కొత్తగా కొలువుదీరనున్న గ్రామపంచాయతీలలో కో ఆప్షన్ మెంబర్లుగా దివ్యాంగులకు అవకాశం కల్పించాలని, వికలాంగుల హక్కుల నాయకులు బండ జహంగీర్ అన్నారు. ఆలేర్ పట్టణంలో ఆదివారం పాలసీతలీ కరణ కేంద్రం వద్ద, ఏర్పాటుచేసిన సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గ్రామపంచాయతీలో 5 శాతం రిజర్వేషన్ పాటిస్తూ , ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా.. కో ఆప్షన్ నెంబర్లుగా ఒక వికలాంగులను నియమించాలని కోరారు. ప్రజా పాలనలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వికలాంగులకు ప్రజలకు చేరవేసేందుకు కో ఆప్షన్ మెంబర్లు వారధిగా పనిచేస్తారని వివరించారు. చతిస్గడ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వికలాంగులను కో ఆప్షన్ నెంబర్లుగా నియమించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కూడా ప్రజా పాలనలో వికలాంగులకు అవకాశాలు కల్పిస్తే, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు విజయకుమార్ ,లక్ష్మణ్, ఆరే ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బుసిరెడ్డి



పెద్దవూర :అమృత్ తెలంగాణ: నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గంపెద్దవూర మండలం,శిరసనగండ్ల గ్రామ వార్డు మెంబర్ డోరేపల్లి నరేష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వారి పుత్రిక హవిల పుట్టిన రోజు మహోత్సవ వేడుకల్లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఆదివారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈసందర్భంగా డోరేపల్లి నరేష్ దంపతులను శాలువాతోబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్నను ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,శిరసనగండ్ల ఉప సర్పంచ్ శివలింగాచారి, సీనియర్ నాయకులు గోవింద్ రెడ్డి, శ్రీను,శంకర్,ఫాస్టర్శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,కోడుమూరు వెంకటరెడ్డి,బుసిరెడ్డి మట్టా రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, నితిన్ మరియు శిరసనగండ్ల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు




అచ్చంపేట : అమృత్ తెలంగాణ: తైక్వాండో అసోసియేషన్ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేటలో షామ్స్ ఫంక్షన్ హాల్ లో తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలు. నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఉదయం ప్రారంభించారు. సాయంత్రం వరకు పోటీలు జరిగాయి. హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్ అదిలాబాద్ నారాయణపేట గద్వాల వివిధ జిల్లాల నుంచి 260 విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి గోల్డ్, సిల్వర్ మెమొంటోలు, సర్టిఫికెట్లను తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాజు నాయక్, సామాజిక కార్యకర్త రాజు లు అందజేశారు. తైక్వాండో ద్వారా విద్యార్థి ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ శారీరిక ఆరోగ్యం, సమన్వయం ఆత్మ రక్షణను పెంపొందించుకుంటాడని సూచించారు. కార్యక్రమంలో తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు బాలరాజు, కార్యదర్శి అబ్దుల్ సత్తార్, కోశాధికారి రాకేష్, తదితరులు ఉన్నారు.

# లక్ష్మీదేవికాలువ నూతన సర్పంచ్ కు సన్మానం

అడ్డగూడూరు : అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని లక్ష్మీదేవికాలువ గ్రామ సర్పంచిగా ఎన్నికైన నూతన సర్పంచ్ వల్లంబట్ల రమాదేవి పూర్ణచంద్రరావును హైదరాబాదులోని తన నివాసంలో లక్ష్మీదేవి కాలువ గ్రామ వాసులు, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పడమటి అంజయ్య, దామర్ల వీరయ్య, కంచు గట్ల వీరభద్రి ,నీలగిరి అంతయ్య, బండి నరసయ్య, పరిపాటి శంకర్, గ్రామ శాఖ రజక సంఘ అధ్యక్షుడు అక్కినపల్లి నర్సయ్యా తదితరులు పాల్గొన్నారు.

# మునుకుంట్ల సర్పంచ్ నరేష్ కు సన్మానం

కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని మునుకుంట్ల గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన గుల్లి నరేష్ ను గ్రామానికి చెందిన వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. నరేష్ తమ సంఘానికి ఉపాధ్యక్షులుగా పని చేస్తున్నారని, తమ సంఘానికి చెందిన నరేష్ సర్పంచ్ కావడం తమకు గర్వంగా ఉందని సభ్యులు తెలిపారు. ఆయనతోపాటు ఉ ప సర్పంచ్ గా ఎన్నికైన కడారి మల్లేష్ ను సన్మానించారు. గ్రామ అభివృద్ధి కొరకు అందరు కలిసి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో 1వ వార్డు సభ్యురాలు




ముడుసు నర్మదా, నాయకులు ముడుసు రామలింగయ్య, ముడుసు బిక్షపతి, యూత్ అధ్యక్షులు నూక బత్తిని కృష్ణంరాజు, చింతపెల్లి యాదగిరి, ముడుసు అనిత, కొంపెల్లి రవి, యాపాల సంతోష్ రెడ్డి, సైదులు,ముడుసు శంకర్,ముడుసు నరసింహా,ముడుసు ఉమాశంకర్, శ్రీశైలం, నూకబత్తిన క్రాంతి,బండ్ల అనిల్,అల్లి సుధాకర్,జలంధర్, అంజమ్మ, ఎల్లమ్మ,లలిత, యాదమ్మ,కనకమ్మ ఉన్నారు.

## ప్రమాణస్వీకారోత్సవాలకు డిజేలు వాడొద్దు.



మల్హార్ రావు.:అమృత్ తెలంగాణ: మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సోమవారం ఆయా కార్యక్రమాలను ప్రజలు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ,ప్రమాణ స్వీకార కార్యక్రమాలు వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్,ఎస్-2రాజన్ కుమార్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదన్నారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలు,ఎన్నికైన ప్రజాప్రతినిధులుఅందరూపోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని తెలిపారు.

## కౌలు రైతు పేరు తో "దళారుల దందా"..

కాటారం: అమృత్ తెలంగాణ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాటారం మండలంలో దళారులు, వ్యవసాయ శాఖలోని కిందిస్థాయి సిబ్బందితో ములాకత్ అయ్యి దళారీ వ్యవస్థకు దారి తీశారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన పత్తిని దళారులు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తూ అమాయక రైతులని మోసం చేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన కొంతమంది వ్యవసాయ శాఖ లోని కిందిస్థాయి సిబ్బంది దళారులకు సహకరిస్తూ కౌలు రైతు అవతారం ఎతుతున్నారు. దళారులతో కుమ్మక్కై తులాభారం తలపిడికెడు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారుల దృష్టి మందగించడంతో కిందిస్థాయి సిబ్బంది అమ్మమ్యాలకు అలవాటు పడుతున్నారు. ఆరుగాలం శ్రమించిన రైతన్నకు కనీసం మద్దతు ధర కూడా లభించడం లేదు. ఆరుగాలం శ్రమించి పంట పండిస్తే మధ్యలో దళారులు, వ్యవసాయ శాఖ కిందిస్థాయి సిబ్బంది సహాయంతో దండుకుంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలు రైతులు కోరుతున్నారు.

## మంచి మనుషుల టీం ఆధ్వర్యంలో



మల్హార్ రావు.:అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన బొబ్బిలి రాజు గౌడ్ ను ఆదివారం తాడిచెర్ల మంచి మనుషుల టీం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ సమస్యలు పరిష్కరించి గ్రామాన్ని మోడల్ పంచాయతీ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచి మనుషుల టీం సభ్యులు కోట నవీన్, షేక్ చాంద్ పాష, ఆకుల ఓదేలు, ఇనుముల రవి, బూడిద ప్రశాంత్, నరేశ్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ రజిత-రమేష్ రెడ్డికి మాజీ ఎంపిపి సన్మానం.!



మల్హార్ రావు.:అమృత్ తెలంగాణ: ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వళ్లెంకుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బొమ్మ రజిత-రమేష్ విజయం సాధించిన సందర్భంగా ఆదివారం మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించ్చారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి,అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రాజు నాయక్ పాల్గొన్నారు.

## హల్ద గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



కుభీర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని హల్ద గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కే రజిత దేవేందర్ ఆదివారం ముధోల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బి నారాయణ్ రావు పటేల్ వారికి శాలవా పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం హల్ద గ్రామస్తులు మాజీ సర్పంచ్ దేవేందర్ ఆధ్వర్యంలో దాదాపుగా బీజేపీ, బిఆర్ ఎస్ పార్టీ నుంచి 50మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అదే విదంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి కొన్ని పూర్తి కావడం జరిగింది. మళ్ళీ రెండో విడతలో ముధోల్ నియోజక వర్గంలో నీ కుభీర్ మండలానికి 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుభీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్ సీనియర్ నాయకులు బంక బాబు మండల యువ నాయకుడు పురం శెట్టి రవికుమార్ ఉప సర్పంచ్ జీవన్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్




మునిపల్లి : అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన మునిపల్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని శనివారం నాడు ట్రైనీ కలెక్టర్ ప్రతిభా శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని. మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను సమయంలో ఒక నివేదిక మండల ఆర్ ఐ ద్వారా రావాలన్నారు. అలాగే మీకు ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలకు వెళ్లి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో మునిపల్లి తహసిల్దార్ గంగాభవాని, డిప్యూటీ తసిల్దార్ మంత్రి ప్రదీప్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుభాష్, గ్రామ పాలన అధికారులు అంజన్ కుమార్ యాదవ్, చంద్రప్రకాష్, నర్సింలు, శివగౌడ్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

## ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్స్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

## బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్



డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ - మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా- డెనిమ్ మినీ షార్ట్సను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె -ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లపుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ- షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్- పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




## ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com